# చురక

-కోపూరి పుష్పాదేవి

భర్తను ఆఫీసుకు సాగనంపుతూ వీధి వరండాలోకి వచ్చిన రాజేశ్వరి యాదాలాపంగా ప్రక్క పోర్షను వైపు చూసింది.

"ఈ వేళ అందులోకి ఎవరో వస్తారట... వీళ్ళయినా మంచి వాళ్ళయితే ఫర్వాలేదు. అబ్బబ్బ... ఇంతకు ముందు ఉండి వెళ్ళిన వాళ్ళు టేపు రికార్డరూ, టివి పెద్ద సౌండ్‌తో పెట్టి, తన ప్రాణం తీసేవాళ్ళు. అదొకటే గాక, ఎప్పుడూ వాళ్ళల్లో వాళ్ళు దెబ్బలాడు కుంటూ పెద్ద న్యూసెన్సుగా తయారయ్యారు. వాళ్ళు ఖాళీ చేసి వెళ్ళిపోవడంతో పెద్ద తలనొప్పి వదిలి పోయింది..." అనుకున్నది రాజేశ్వరి లోపలకు వెళ్ళబోతూ.

ఇరుగు పొరుగున ఏ ఇల్లు ఖాళీ అయినా, అందులోకి, తన స్వభావానికి సరిపడిన వాళ్ళూ, తనతో స్నేహం చేసేవాళ్ళూ వస్తారేమోనని ఆశ పడుతూ ఉంటుంది ఆమె. ఇంతవరకూ ఆ కోరిక తీరలేదు.

❖ ❖ ❖

మధ్యాహ్నం రెండు గంటలకు ట్రక్కులో సామాన్లు వచ్చాయి. భార్యా భర్తలు కాబోలు, ఒక ఆరేళ్ళ బాబుతో ఆటో దిగారు. ఆమె హడావుడిగా లోపలకు వెళ్ళి ఇల్లంతా చూసి, తమ వరండాలో నిలబడిన రాజేశ్వరి దగ్గరకు వచ్చింది నవ్వు ముఖంతో. "ఏమండీ ఈ పోర్షనులో మీరు ఉంటున్నారా... ఎంత మంది పిల్లలు... మీ వారేం చేస్తుంటారు...?" గబ గబా అడిగింది.

"ఇంకా పిల్లలు లేరండీ. మా వారికి కమిషన్ బిజినెస్. రండి లోపలికి..." పిలిచింది రాజేశ్వరి.

"ఎలా ఉంటుందో, ఏమో అనుకున్నా..., మా వారి సెలక్షన్. ఇల్లు బాగానే ఉంది. మీరు కూడా నచ్చారు. ఇంకా సామాన్లు సర్దుకోవాలి గదండీ... తరువాత వస్తాను..." అంటూ సుడిగాలిలా వెళ్ళిపోయింది ఆమె.

"భలే మనిషి. మంచి స్పీడ్‌గా ఉన్నది. చూస్తుంటే స్నేహపాత్రురాలు లాగేనే కనిపిస్తోంది..." అనుకుంటూ రాజేశ్వరి కూడా లోపలకు వెళ్ళిపోయింది. తరువాత ఆమె భర్త పిలుస్తుంటే విని, ఆమె పేరు స్వాతి కాబోలు అనుకున్నది.

❖ ❖ ❖

రాజేశ్వరీ వాళ్ళు ఆ ఇంట్లో చేరి, సంవత్సరం కావస్తున్నా, ఇరుగు పొరుగు వారితో ఆమెకు ముఖ పరిచయమే గానీ, ఎవరితోనూ స్నేహం కుదరలేదు. అటువంటిది స్వాతీ వాళ్ళు వచ్చి, పట్టుమని పది రోజులైనా గడువక మునుపే ఇరుగు పొరుగు అందరితో స్నేహం కలిపేసుకున్నది స్వాతి. అదే చాలా ఆశ్చర్యంగా ఉన్నది రాజేశ్వరికి.

స్వాతి భర్త ఎల్ఐసిలో క్లర్కు. అతను ఆఫీసుకు, కొడుకు కాన్వెంటుకు వెళ్ళిపోయిన తరువాత, స్వాతి తమ ఇంట్లో ఉండదు. కొద్దిసేపు రాజేశ్వరితో కబుర్లు చెబుతూనో, మరి కొద్దిసేపు ప్రక్క ఇంటి విమలతో కలిసి ఏవో అల్లుతూ, తరువాత ఎదురింటి ఫాతిమా వాళ్ళ చీరలు ఎంబ్రాయిడరీ చేస్తూనో కూర్చుంటుంది. ఒకవేళ, తనకు పని ఉండి ఇంట్లో ఉండిపోతే, రెండిళ్ళ అవతల ఉండే మేరీనో, భారతో వచ్చి లాక్కువెళ్తారు. అందరూ కలిసి షాపింగుకో, సినిమాకో వెళ్తుంటారు. వాళ్ళతో పాటు రాజేశ్వరినీ రమ్మని అంటుంది స్వాతి. కానీ, వాళ్ళు చూసే పాషండుడు, బజారు కేడీ లాంటి సినిమాలు రాజేశ్వరికి నచ్చక, ఆమె వెళ్ళదు.

చక్కగా లైబ్రరీకో, ఏదన్నా మంచి నాటకానికో, లేక ఏ కృష్ణానది ఒడ్డుకో వెళ్ళి, సాహిత్య చర్చ చెయ్యాలని ఉంటుంది రాజేశ్వరికి. వాళ్ళేమో అసలు పుస్తకాలే చదవరు. సాహిత్యమంటేనే తెలియదు. కాకపోతే, నీకు తోడు కావాలంటే, నేను వస్తాను వదినా..." అంటుంది అందరితో చనువుగా వరుసలు కలిపెయ్యగల స్వాతి. కానీ, అభిరుచి లేనివాళ్ళను బలవంతంగా తీసుకు వెళ్ళడం రాజేశ్వరికి నచ్చదు.

స్వాతీ వాళ్ళ అమ్మగారికి సుస్తీగా ఉన్నదని, ఆ రోజు పుట్టింటికి నెల్లూరు వెళ్ళింది ఆమె. నెల రోజులయినా రాలేదు. స్వాతి లేక, వీధి వీధంతా చిన్నబోయినట్లు అనిపించింది అక్కడివారికి. అందరూ రాజేశ్వరిని అడుగుతున్నారు "స్వాతి ఎప్పుడు వస్తుందని...?" ఆమెపై వారు పెంచుకున్న అభిమానం వింతనిపించింది రాజేశ్వరికి.

❖ ❖ ❖

రాజేశ్వరి తెలుగు లిటరేచర్‌తో పోస్ట్ గ్రాడ్యుయేషన్

చేసింది. ఆమె తల్లికి నాట్యమంటే అభిమానం. తండ్రికి సంగీతంపై మక్కువ. అందుకే ధనవంతులైన వారు తమ ఒక్కగానొక్క కుమార్తెకు ఆ రెండూ చెప్పించారు. ఇంకా, రాజేశ్వరికి సాహిత్యాభిమానమూ ప్రవేశమూ కూడా ఉన్నాయి. కథలూ, కవితలూ వ్రాస్తూ, నలుగురిలో గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని ఆశపడుతూ ఉంటుంది. మహిళా సమాజం వంటిది పెట్టి, సంఘ సేవ చెయ్యాలని కూడా కోరిక ఉన్నది ఆమెకి.

"ఇన్ని ఉన్న తనను ఎవరూ పట్టించుకోరు. చదువూ, సంధ్యా లేని స్వాతి కోసం ఆరాటపడతారేమిటోనని" రాజేశ్వరి ఆలోచిస్తూ ఉంటుంది. చుట్టుపక్కల వారందరూ స్వాతీ, స్వాతీ అని కలవరిస్తుంటే ఆమె మీద అసూయ కూడా కలుగుతూ ఉంటుంది రాజేశ్వరికి.

❖ ❖ ❖

## అనుభూతి

ఈ ఏకాంత వేణువులో
ఓ స్వరాన్నై వికసిస్తాను
గాలి మోసుకొస్తున్న కలలు
మొగ్గలపై వాలి పూలవుతున్నాయి
విశ్వ పుస్తక వనంలో ప్రకృతి
కవిత్వంలా విరబూస్తోంది
ప్రేమ పక్షులారా మిమ్మల్ని
నా మేధో వలయంలో బంధించి
ఓ ప్రేమ కావ్యం చెప్పించుకుంటాను
ఆ నెలవంకలోంచీ వెన్నెలను
చేది ఈ అమావాస్య
చీకట్లపై చల్లుతాను
శేషేంద్ర, కవితా ప్రపంచంలోని
వసంతాలన్నీ తాగి తీయగా
పాడే 'కోకిల'
ఆ పాటలే నా ప్రపంచానికి ఊపిరి
నా ఆకాశం అనుభూతి చుక్కల
కళ్ళతో మధువు వర్షిస్తోంది
సాగిపోయే 'అనుభూతి'లో
ఆగిపోని పయనం నాది
నేను ఆత్మకళాభ్యాసిని

**-అమళ్ళదిన్నె భరద్వాజ**

మరో వారానికి స్వాతి భర్త వెళ్ళి, తీసుకువచ్చాడు ఆమెని.

ఆ రోజు మధ్యాహ్నం, "వదినా చూడు ఆ అమ్మాయిని... చెత్తకుండీ దగ్గర ఎవరో పారేసిన పాసి పోయిన అన్నం తింటోంది..." రాజేశ్వరిని పిలిచి చూపిస్తూ అన్నది స్వాతి.

"అవును స్వాతీ, ఆ అమ్మాయి పిచ్చిదిలా ఉంది. ఈ నెల రోజుల నుండీ అప్పుడప్పుడు ఇటు వస్తోంది. తనలో తనే మాట్లాడుకుంటూ ఉంటుంది. ఎవరినీ ఏమీ అడగదు. అలా రోడ్డు మీద ఏదైనా దొరికితే తిని, కాసేపు కూర్చుని వెళ్ళిపోతుంది. నిజంగానే పిచ్చిదో, లేక నాటకమాడి... ఏదయినా కాజెయ్యాలని చూస్తోందో..." అన్నది రాజేశ్వరి.

"ఛఛ... నాటకం కాదు వదినా, ఆ మురికి బట్టలూ, పిడచ కట్టిన తలా చూస్తుంటే నాటక మనిపించడంలేదు. సరిగ్గా చూడు... ఆ ముఖం ఎవరో మంచి కుటుంబపు అమ్మాయిలా అన్పించడం లేదూ..., ఆ కళ్ళు చూడు... ఎంత అమాయకంగా ఉన్నాయో...! పద్దెనిమిదో, ఇరవయ్యేళ్ళో ఉంటాయేమో... పాపం మతి స్థిరం లేక అయిన వాళ్ళని వదిలి వచ్చేసి ఉంటుంది. ఈమె కనిపించక ఆ తల్లిదండ్రులు ఎంత తల్లడిల్లుతున్నారో... "ఇప్పుడే వస్తాను..." అంటూ వడి వడిగా ఆ అమ్మాయి దగ్గరకు వెళ్ళిన స్వాతి, "మీదే వూరు, నీ పేరేమిటి...?" అని అడిగింది.

ఆ అమ్మాయి పిచ్చి చూపులు చూసింది తప్ప, జవాబు చెప్పలేదు. స్వాతి ఎన్నిసార్లు అడిగినా, ఎన్ని రకాలుగా మార్చి అడిగినా ఫలితం లేకపోయింది. "అన్నం పెడతాను తింటావా అనీ, మంచి చీర ఇస్తాను కట్టుకుంటావా..." అని అడిగినా, ఉలుకూ పలుకూ లేకుండా ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

"అయ్యో పాపం... అయ్యో పాపం..." అంటూ స్వాతి ఆ రోజంతా ఆ అమ్మాయిని తలుచుకుంటూనే ఉంది.

మరునాడు మధ్యాహ్నం మళ్ళీ వచ్చి, చెత్త కుండీలో ఏరుకుంటోంది ఆ అమ్మాయి. వివరాలు కనుక్కుందామని స్వాతి మళ్ళీ ప్రయత్నం చేసినా, ఏమీ లాభం లేకపోయింది. అప్పుడే వచ్చిన పనిమనిషి రమణమ్మను పిలిచి, ఆ అమ్మాయిని మన ఇంటికి తీసుకురా..." అన్నది స్వాతి.

"మన ఇంటికా...! ఎందుకూ...?" రాజేశ్వరీ, రమ

ఐమ్మా ఇద్దరూ ఒకేసారి అడిగారు.

"శుభ్రంగా స్నానం చేయించి, మంచి బట్టలు కడదామని..." అన్నది స్వాతి.

"నీకేమైనా వెర్రా..., ఛాదస్తమా...? ఎవరో, ఏమిటో తెలుసుకోకుండా, ఆ పిచ్చిదాన్ని మన ఇంటికి తీసుకు రావటం, స్నానం, బట్టలూ ఏమిటి స్వాతీ..." అన్నది రాజేశ్వరి.

"దారినపోయే తద్దినం తలకెత్తుకున్నట్లు, ఆ పిచ్చి దాని ఊసు మనకెందుకమ్మా..., లేని పోని గొడవలవు తాయేమో...?" అన్నది రమణమ్మ.

"ఎవరైతే ఏమిటి వదినా..., ఆమె కూడా మన లాంటి మనిషే కదా... చూడు, ఆకతాయి పిల్లలు రాళ్ళతో కొట్టిన దెబ్బలు... రక్తం కారుతున్నా, ఆమె పట్టించుకోవడంలేదు. ఏ అమ్మ కన్న బిడ్డో... ఎవరికి వారు మనకెందుకు అని ఊరుకుంటే, ఆమె ఏమయి పోతుందో... అసలే, వయసులో ఉన్నది... తీసుకురా, రమణమ్మా..." మళ్ళీ చెప్పింది స్వాతి.

ఇక తప్పదన్నట్లు, రమణమ్మ ఆ అమ్మాయిని ఒక విధంగా బలవంతాన తీసుకువచ్చి, శుభ్రంగా తలంటు స్నానం చేయించి, స్వాతి ఇచ్చిన చీర కట్టింది. అన్నం పెడితే, అన్నం ముఖం చూసి ఎన్నాళ్ళయిందో అన్నట్లు, ఆబగా తిన్నది. ఇదంతా వింతగా చూశారు ఇరుగు పొరుగు అంతా. స్నానం చేయించిన తర్వాత, కడిగిన ముత్యంలా మెరిసింది ఆ అమ్మాయి. మళ్ళీ కొందరు ఆ అమ్మాయి వివరాలు రాబడదామని ప్రయత్నించినా, గుడ్లప్పగించి చూసింది కానీ, ఏమీ చెప్పలేదు.

"రమణమ్మా... ఈమెను రెండు రోజులు మీ ఇంట్లో ఉంచుకోవూ, ఈ ఊళ్ళో మా దూరపు బంధువు, గవర్నమెంట్ హాస్పిటల్లో డాక్టరుగా చేస్తున్నారు. ఆయన పిచ్చి వాళ్ళకు వైద్యం చేస్తారట. ఆయనకు చూపిద్దాం. మా ఇంట్లోనే ఉంచుకోవచ్చుగానీ, మా ఆయన ఏమంటారోనని భయం..." బ్రతిమాలింది స్వాతి.

"అలాగేలేమ్మా... నువ్వింత చేస్తున్నప్పుడు, నాకు చేతనయింది నేనూ చేస్తాను. రేపు అయ్యగారు ఆఫీసుకు వెళ్ళిపోయాక, ఈమెను ఆస్పత్రికి తీసుకుపోదాం..." అన్నది రమణమ్మ.

"ఏమిటో... తనో గొప్ప ధనవంతురాలా? ఊరిని ఉద్ధరించడానికి పుట్టినట్లు, అన్నీ తలకెత్తుకుంటుంది. రేపు, వాళ్ళాయనకు తెలిస్తే, అప్పుడు కుదురుతుంది తిక్క..." అనుకున్నది రాజేశ్వరి.

❖ ❖ ❖

డాక్టరు రామచంద్రరావు గారు కూడా సహృదయులు. ఆమెను ఆస్పత్రిలో చేర్చుకుని, మంచి వైద్యం

## అజాగళం

గంగ పొంగివస్తే
ఆనకట్టల జటాజూటాల్లేవ్
భారీవర్షం కురిసి భూమ్మీద జారి
బిరబిరా సముద్రంలోకి ఇంకిపోయాక
అందనంత దూరం వెళ్ళిపోయాక
మంత్రోపదేశం చేసి
నీళ్ళను మళ్ళించాలనుకోకండి
మహానుభావులారా!
మీరు బాటవెంట నడుస్తుంటే
మీ అడుగుజాడల్లో నడిచే
పెంపకం కుక్కపిల్లలు కావు వాగులూ
వంకలూ-

ఉసూరుమంటూ లక్షల క్యూసెక్కుల నీళ్ళు
ఉప్పు సముద్రం పాలవుతుంటే
చావుదినాలే తప్ప జన్మదినాలకు తావులేదు

నీటిని ఆపటం చేతకాక
నోటికొచ్చినట్టు మాట్లాడే ఎవ్వడినైనా
జనం క్షమిస్తారనుకోకండి!

కడలిలో కలిసేందుకే
జడివాన కురిసిందికాని
మీరు కాలు అడ్డం పెడతారనీ
కట్ట అడ్డం కడతారనీ
అనుకోలేదు కలలోనైన వాన-

కళ్ళముందుట వాగులన్నీ పొంగిపోతుంటే
గుండెలన్నీ బాదుకుంటూ తన జుట్టు తనే
పీక్కుంటూ
ఇంటి మీది చినుకుదారలకు
నాల్కలు చాపుతున్నారు
పాల పొదుగు వదిలి
మేక మెడస్తనాల్ని పిండుకున్నట్టు-

-కందుకూరి శ్రీరాములు

చేశారు.

త్వరగానే కోలుకున్న ఆమె, తన పేరు ఉమ అనీ, తమది వెంకటాపురం అనే పల్లెటూరనీ, అక్కడ తన తల్లీ, తమ్ముడూ ఉన్నారనీ, ఒకటొకటీ నిదానంగా చెప్పింది.

స్వాతి వాళ్ళకి ఉత్తరం వ్రాసింది. ఆ ఉత్తరం చూడ టంతోనే రెక్కలు కట్టుకు వ్రాలారు ఆమె తల్లి రుక్మిణమ్మ, తమ్ముడు గోపి.

కూతురిని కళ్ళ నిండుగా చూసుకుని, అక్కున చేర్చుకుని, కన్నీరు మున్నీరయింది ఆ తల్లి. మూడు నెలల క్రితం, మతి స్థిరం తప్పి, ఇల్లు వదిలిపోయిన ఉమ, తిరిగి క్షేమంగా కనిపించటం, ఆ కన్నతల్లికి ఓ పెన్నిధి దొరికినట్లు పొంగిపోయింది. ఆశ వదులుకున్న తమ బిడ్డ ఆరోగ్యంగా కనబడడం నమ్మశక్యం కాలేదు ఆమెకి. దీనికి కారణమయిన స్వాతి పాదాలకు మ్రొక్కబోయింది రుక్మిణమ్మ.

"ఛఛ, పెద్దవారు... అదేం పనండీ. అసలు మీ అమ్మాయి జబ్బు నయం కావడానికి కారణం ఈ డాక్టరు గారు. ప్రతిఫలం ఆశించక, ఉమకు మంచి వైద్యం చేశారు..." అన్నది స్వాతి.

"నాదేం లేదమ్మా..., మీ అమ్మాయి మీకు దక్క డానికి ఈ స్వాతి చేసిన కృషే కారణం..." అన్నారు డాక్టరు స్వాతి వైపు అభిమానంగా చూస్తూ.

"ఏమో బాబూ, మీరిద్దరూ మంచివారు. మానవత్వంతో ఆదుకున్నారు కాబట్టే, నా బిడ్డ నాకు దక్కింది. ఏమిచ్చీ మీ ఋణం తీర్చుకోలేను..." అన్నారు రుక్మిణమ్మ కళ్ళు వత్తుకుంటూ.

"ఇప్పుడు అవన్నీ ఎందుకు గానీ, ఉమకీ వ్యాధి మొదటి నుండీ ఉన్నదా...?" అడిగింది స్వాతి.

"ఛ ఛ, అది బంగారం లాంటి పిల్ల. మాది పల్లె టూరు అవడం వల్ల దానికి పెద్దగా చదువు చెప్పించ లేదు గానీ, దానికి చదువంటే ఎంత ఇష్టమో..., మా మేనల్లుడు ప్రసాద్, వాళ్ళు లేని వాళ్ళు. మేమూ లేని వాళ్ళమే. అయినా, కష్టపడి అతణ్ణి బాగా చదివించి, అల్లుణ్ణి చేసుకుందామనుకున్నారు మా వారు.

ఆ కృతఘ్నుడు యమ్.యస్.సి. వరకూ మా డబ్బుతో చదివి, మంచి ఉద్యోగం రాగానే, ఎక్కువ కట్నం వస్తుందని, మరో అమ్మాయిని పెళ్లి చేసు కున్నాడు.

ఆ దెబ్బకి, కొద్దో గొప్పో ఉన్న డబ్బూ పోయి, ఈ పిల్లకు పెళ్ళి ఎలా చెయ్యాలో తెలియక దిగులు పడి, గుండె జబ్బుతో ఆయన పోయారు.

చిన్నతనం నుండీ అతనిపై ఆశలు పెంచుకున్న ఇది, వాడు చేసిన మోసమే కాక, తండ్రి కూడా హఠా త్తుగా పోవడంతో మతి స్థిమితం కోల్పోయింది. పిచ్చి పిచ్చిగా మాట్లాడటం మొదలుపెట్టింది. కొద్దిగా డబ్బు చూసుకుని, వైద్యం చేయిద్దాం అనుకుంటూ ఉండగానే ఎటో వెళ్ళిపోయింది. వెతికీ, వెతికీ, వేసారిపోయాము. పేపర్లలో వేయించీ, టీవీలో చూపించీ డబ్బు ఖర్చు అయి, అప్పులు మిగిలాయి కానీ, దీని జాడ దొరక లేదు. ఇదిగో ఈ పిల్లవాడు లేకుంటే నేనూ ఏ నుయ్యో, గొయ్యో చూసుకునే దాన్ని..." కన్నీళ్ళు తుడుచుకుంది రుక్మిణమ్మ.

"పోనీలెండి... అయిపోయిందేదో అయిపోయింది. ఈవేళ డిశ్చార్జి చేస్తారట, మా ఇంట్లో రెండు రోజు లుండి వెళ్ళండి..." అన్నది స్వాతి.

వయసులో చిన్నదానివైనా, గొప్ప మనసుతో నాకింత మహోపకారం చేశావు. ఈ బీద తల్లి నీకు ఏమిచ్చుకోగలదు...? నువ్వు నా పెద్ద కూతురు వను కుంటాను. నువ్వూ, అల్లుడు గారూ, బాబూ మా పల్లెకి వచ్చి, పదిరోజులుండాలి..." స్వాతి చేతులు పుచ్చుకుని బ్రతిమాలింది రుక్మిణమ్మ.

స్వాతి భర్తకు ఉమ సంగతి ఈ మధ్యనే తెలిసింది. అప్పుడే అనుకోకుండా, ఉమని చూడటానికి హాస్పి టల్‌కు వచ్చిన అతనూ, రాజేశ్వరీ, ఫాతిమా, భారతీ, డాక్టరు గారూ, స్టాఫూ అందరూ ఆ దృశ్యం చూసి, చలించి పోయారు.

"ఆ రోజు పిచ్చిపని చేస్తోందని స్వాతిని దుయ్య బట్టాను. కానీ, స్వాతి ఎంత విశాలంగా ఆలోచిం చిందో, ఎంతటి మానవత్వం ప్రదర్శించిందో నాకి ప్పుడు అర్థమవుతోంది. అందరూ గాంధీ గారంతటి మహాత్ములూ, మదర్ థెరిస్సా వంటి గొప్పవారూ కాక పోయినా, తమకు చేతనైన ఏ చిన్న సాయం ఇతరులకు అందించినా జన్మ సార్థకమవుతుంది. 'కొండంత ఆలోచన కన్నా, కాసింత ఆచరణ మేలు' అని స్వాతి నిరూపించింది..." అనుకున్నది రాజేశ్వరి.

ఇరుగు పొరుగు, హాస్పిటల్ స్టాఫ్ అందరితో కలిసి, భర్త కూడా తనను మెచ్చుకుంటుంటే, ఆశించని బహు మతి లభించినట్లు పొంగిపోయింది స్వాతి. ■